# ప్రజల మాట ప్రగతి బాట

# బెల్లంపల్లి నియోజకవర్గం

## పకడ్బందీగా తనిఖీలు చేయాలి

- చెక్ పోస్టుల వద్ద పటిష్ట నిఘా ఉంచాలి
- పోలీస్ సిబ్బందితో డీసీపీ సుధీర్ రాంనాత్ కేకన్

కాసిపేట, నవంబర్ 3 : తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవమరించడంతో పాటు వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించాలని మంచిర్యాల డీసీపీ సుధీర్ కేకన్ ఆదేశించారు. గురువారం కాసిపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని సోమగూడెం జాతీయ రహదారిపై గల టోల్ ప్లాజా వద్ద చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాహన తనిఖీలు చేసిన వాహనాలను నమోదు చేసిన రిజిస్టర్‌ను పరిశీలించడంతో పాటు స్వయంగా వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీసీపీ సుధీర్ రాంనాథ్ కేకన్ మాట్లాడుతూ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు చెక్ పోస్టులు కీలకమని తెలిపారు. మంచిర్యాల జోన్ చెక్ పోస్టుల్లో సాయుధ బలగాలతో కూడిన వ్యవహారాలతో పకడ్బందీగా నిత్యం చెక్ పోస్ట్ లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అక్రమ మార్గంలో ఎటువంటి మద్యం, డబ్బు, ప్రజలను ప్రలోబ పెట్టే వస్తువులను రాకుండా వివిధ శాఖల సమన్వయంతో 24 గంటల పర్యవేక్షణలో చెక్ పోస్ట్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. డీసీపీ వెంట మందమర్రి సీఐ మహేందర్ రెడ్డి, కాసిపేట ఎస్ఐ గంగారం, కానిస్టేబుళ్లు ఉన్నారు.



కాసిపేట : వాహనాల తనిఖీని పరిశీలిస్తున్న డీసీపీ సుధీర్ రాంనాథ్ కేకన్

## 207 కేసులు నమోదు

బెల్లంపల్లి, నవంబర్ 3: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బెల్లంపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కార్యాలయ పరిధిలో గత నెల 9 నుంచి ఇప్పటి వరకు దాడులు నిర్వహించి 207 కేసులు నమోదు చేసి, 160 మందిని అరెస్ట్ చేసినట్లు ఎక్సైజ్ శాఖ సీఐ దీపక్ తెలిపారు. ఈ దాడుల్లో 310.21 లీటర్ల నాటుసారా, 1170 కిలోల బెల్లం, 62 కిలోల పటిక స్వాధీనం చేసుకుని 25,600 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. బెల్ట్ షాపుల్లో విస్తృతంగా దాడులు నిర్వహించి 316.14 లీటర్ల మద్యం, 407.79 లీటర్ల బీరును స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. 60 లీటర్ల అక్రమ తెల్ల కల్లును ధ్వంసం చేసినట్లు తెలిపారు. అక్రమ రవాణాకు వినియోగించిన ద్విచక్ర వాహనాలను జప్తు చేశామన్నారు. ఎక్సైజ్ నేరాలకు పాల్పడిన 29 మందిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు వివరించారు. గూగూల్ ప్లే స్టోర్‌లో వెరిట్ యాప్‌తో నకిలీ మద్యం గుర్తించవచ్చని తెలిపారు. అక్రమ మద్యానికి సంబంధించిన సమాచారాన్ని టోల్ ఫ్రీ నంబర్ 1804252523, అబ్కారీ శాఖ ఇన్‌స్పెక్టర్‌కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

### గుడుంబా స్థావరాలపై దాడి

నెన్నెల, నవంబర్ 3: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మద్యం, గుడుంబా నియంత్రణలో భాగంగా మండలంలోని కుష్నపల్లి గ్రామంలో గుడుంబా తయారు చేస్తున్న స్థావరాలపై దాడులు చేసి 240 కిలోల బెల్లం స్వాధీన పర్చుకున్నట్లు ఎస్ఐ శ్యామ్‌పటేల్ తెలిపారు. శుక్రవారం కుష్నపల్లి గ్రామంలో నమ్మదగిన సమాచారంతో స్థావరాలపై దాడులు చేయగా గుడుంబా తయారీకి ఉపయోగించే 12 కాటన్ల బెల్లం, 8 కిలోల స్పటిక, 250 లీటర్ల బెల్లం పానకం ,45 లీటర్ల గుడుంబా ను పట్టుకున్నట్లు తెలిపారు. బెల్లంపానకం ను , తయారికి వినియోగించే పరికరాలను ధ్వంసం చేసినట్లు తెలిపారు. మడేపు శంకర్, మధునక్కపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

### ఖర్జీభీంపూర్‌లో..

భీమిని, నవంబర్ 3 : భీమిని మండలంలోని ఖర్జీభీంపూర్ గ్రామంలో శుక్రవారం బెల్లంపల్లి ఎక్సైజ్ అధికారులు గుడుంబా స్థావరంపై దాడులు నిర్వహించారు. సందర్భంగా ఎక్సైజ్ సీఐ నిర్మలపాటిల్ మాట్లాడుతూ పక్కా సమాచారం మేరకు గుడుంబా స్థావరంపై దాడి చేసినట్లు తెలిపారు. గుడుంబా తయారీకి ఉపయోగించే సామగ్రిని ధ్వంసం చేశామన్నారు. ఈ దాడిలో మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఆమె వెంట సిబ్బంది ఉన్నారు.

### నేడు కన్నెపల్లిలో ఎమ్మెల్యే ప్రచారం

కన్నెపల్లి, నవంబర్ 3 : కన్నెపల్లి మండలంలో శనివారం నిర్వహించే బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్య ప్రచారానికి మండలంలోని నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని జడ్పీటీసీ కౌటారపు సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. దుర్గం చిన్నయ్య పలు గ్రామాల్లో పర్యటించనున్నారని కార్యకర్తలు, నాయకులు ఆయన వెంట ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలన్నారు. ఎన్నికల్లో దుర్గం చిన్నయ్యను గెలిపించుకోవాలని సూచించారు.

## మేలు రకమైన చేపల పెంపకంతో లాభాలు

- జమ్మికుంట కృషి విజ్ఞానకేంద్రం మత్స్య విభాగం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ప్రభాకర్

బెల్లంపల్లిరూరల్, నవంబర్ 3: రైతులు మేలు రకమైన చేపలను పెంచితే మెరుగైన లాభాలుంటాయని జమ్మికుంట కృషి విజ్ఞానకేంద్రం మత్స్య విభాగం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ప్రభాకర్ అన్నారు. శుక్రవారం బెల్లంపల్లి కృషి విజ్ఞానకేంద్రంలో రైతులకు చేపల పెంపకం పై నిర్వహిస్తున్న రెండవ రోజు శిక్షణ కార్యక్రమంలో పాల్గొని పలు సూచనలు అందించారు. మేలు రకాలైన చేపల జాతులు, పెంపకానికి అనుకూలమైన నేలల పరిస్థితులపై రైతులకు అవగాహన కల్పించారు. చేపల పెంపకం వల్ల గ్రామీణ ప్రాంత రైతులు ఆర్థికంగా లాభాలు సాధించవచ్చని సూచించారు. చేపల ఆధారిత వంటకాలు, ఉత్పత్తులపై వివరించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞానకేంద్రం బెల్లంపల్లి గృహ విజ్ఞానశాస్త్రవేత్త డాక్టర్ ప్రియ సుగంధి, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ కోట శివకృష్ణ ,రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మత్స్య విభాగం శాస్త్రవేత్త డాక్టర్ ప్రభాకర్

### విద్యార్థులకు అభ్యసన సామర్థ్యాలపై పరీక్ష



తాండూర్‌లో పరీక్షలను పరిశీలిస్తున్న ఎంఈవో వాసాల ప్రభాకర్

తాండూర్, నవంబర్ 3 : విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పరిశీలనకు దేశవ్యాప్తంగా నిర్వహించే జాతీయ సాధన సర్వేలో భాగంగా మండలంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో నిర్వహించిన పరీక్షలను మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 18 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 3,6,9 విద్యార్థులకు అభ్యసన సామర్థ్యాలపై పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షల్లో మండలంలోని 626 మంది విద్యార్థులకు గాను 535 మంది విద్యార్థులు హాజరై పరీక్షలు రాశారని తెలిపారు. పరీక్షల నిర్వహణ కోసం కాసిపేట మండలంలోని మోడల్ స్కూల్ విద్యార్థులు 28 మందిని ఇన్విజిలేటర్లుగా నియమించినట్లు తెలిపారు. ఎంఈవో వెంట ఉపాధ్యాయులు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్లున్నారు.

### విద్యార్థులకు సీస్ పరీక్ష

కాసిపేట, నవంబర్ 3 : కాసిపేట మండలంలోని ఆయా పాఠశాలల్లో గురువారం సీస్ స్టేట్ ఎడ్యుకేషన్ అచీవ్‌మెంట్ సర్వే పరీక్ష ను నిర్వహించారు. 3,6,9 తరగతుల విద్యార్థులకు అభ్యాసన సామర్థ్యాలపై పరీక్ష నిర్వహించారు. 24 గంటల పర్యవేక్షణలో చెక్ పోస్ట్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. డీసీపీ వెంట మందమర్రి సీఐ మహేందర్ రెడ్డి, కాసిపేట ఎస్ఐ గంగారం ఉన్నారు.



కాసిపేట : దేవాపూర్‌లో పరీక్ష నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

## పారిశుధ్య పనులు సక్రమంగా చేపట్టాలి

- ఎంపీవో సత్యనారాయణ

తాండూర్, నవంబర్ 3 : మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో పారిశుధ్య పనులు సక్రమంగా చేపట్టాలని ఎంపీవో సత్యనారాయణ కార్యదర్శులను ఆదేశించారు.

మొబైల్ ఇన్‌స్పెక్షన్‌లో భాగంగా మండలంలోని గోపాల్‌నగర్ గ్రామపంచాయతీని శుక్రవారం ఎంపీవో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. ప్రతి రోజూ ఉదయం 7 గంటలకు విధులకు హాజరై శానిటేషన్ పనులను విస్తృతంగా చేపట్టి డైలీ శానిటేషన్ రిపోర్ట్‌ను మొబైల్ యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. ప్రతి రోజూ ట్రాక్టర్ ద్వారా చెత్తను సెగ్రిగేషన్ షెడ్డుకు తరలించి చెత్తను వేరు చేయాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, రోడ్లపై చెత్త, కర్రలు, బండలు లేకుండా చూడాలని, ఈ నెల చివరి వరకు ఇంటి పన్నులు వంద శాతం పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని, వాటర్ ట్యాంక్‌లను క్లీనింగ్ చేసి రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణ పనులను పరిశీలిచారు. ఎలక్షన్ కోడ్ ఉన్న దృష్ట్యా కోడ్ అమలు పరచాలని, పోలింగ్ స్టేషన్‌లలో శానిటేషన్ చేపట్టాలని సూచించారు. గ్రామ పంచాయతీ రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని గ్రామ పంచాయతీ ద్వారా జారీ చేయబడి ధృవీకరణ పత్రాలను వెంటనే జారీ చేయాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శి కే వసంత, మల్టీ పర్పస్ కార్మికులు ఉన్నారు.



గోపాల్ నగర్ జీపీలో రికార్డులు పరిశీలిస్తున్న ఎంపీవో సత్యనారాయణ

## దస్నాపూర్‌లో వైద్య శిబిరం



వైద్య శిబిరం నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

వేమనపల్లి,నవంబర్ 3 : మండలంలోని దస్నాపూర్ గ్రామంలో శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు రాజేశ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. పలువురికి వైద్య పరీక్షలు చేసి మందులను అందజేశారు. జ్వర పీడితుల నుంచి రక్త నమూనాలను సేకరించారు. అనంతరం డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. స్వచ్ఛమైన నీటిని తాగాలన్నారు. ఎన్‌సీడీ కార్యక్రమంలో భాగంగా పలువురికి బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ లింగయ్య, కార్యదర్శి యూసుఫ్, ఏఎన్ఎం రాజ్యలక్ష్మి, ఆశ కార్యకర్త సుజాత తదితరులు పాల్గొన్నారు

### వైస్సార్‌టీపీ నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడి రాజీనామా

కాసిపేట, నవంబర్ 3 : బెల్లంపల్లి వైస్సార్ టీపీ నియోజకవర్గ అధ్యక్షుడు భూక్యా సాయి పున్నం తమ పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు కాసిపేట ప్రెస్ క్లబ్ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో భూక్య సాయి పున్నం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో వైఎస్సార్ టీపీ పార్టీ ఆలోచనలు అదే విధంగా పార్టీ, ఒంటెద్దు పోకడ, లోకల్ క్యాడర్ వాళ్లని పట్టించుకోకపోవడం, పార్టీ కోసం పని చేసినా గుర్తించడం లేదని, గత 3 సంవత్సరాలుగా చేసినా సేవలను గుర్తించకపోవడంతో పార్టీ కి రాజీనామా చేసినట్లు తెలిపారు. రెండు రోజుల్లో కార్యకర్తల అభిప్రాయం మేరకు భవిష్యత్ కార్యాచరణ, అదే విధంగా గిరిజనులకు మేలు చేసే పార్టీ లతో కలిసి పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అజ్మీరా నరేశ్, అజ్మీరా కుమార్, బదావత్ కిరణ్, రమేశ్, భూక్యా కిరణ్, అజ్మీరా నరేశ్, రమేశ్, బానోత్ వినేశ్,దితరులు పాల్గొన్నారు.

### తహసీల్దార్ కు వినతి

కాసిపేట, నవంబర్ 3 : కాసిపేట మండల తహసీల్ కార్యాలయంలో సోమగుడెం(కే) గ్రామ పంచాయతీకి చెందిన పలువురు గ్రామస్తులు తమ పంచాయతీ లో గల ట్యాంక్ బస్తీలోని భూమిని కబ్జా చేస్తున్నారని, దీనిపై చర్య తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ కనుకుల రాకేశ్ మాట్లాడుతూ సర్వే నంబర్ 146/14 లో గల రెండు ఎకరాల 22 గుంటల భూమి కి సంబంధించిన పట్టా కేకే ఓసీలో పెట్టి డబ్బులు తీసుకున్నారని, కానీ మళ్లీ ఇప్పుడు అదే పట్టాని ధరణి లో తండ్రి పేరు తప్పు గా ఎక్కించుకొని ఆ భూమిని కబ్జా చేసి అమ్మే ప్రయత్నం జరుగుతుందని, విచారణ చేసి దాన్ని పంచాయతీలో గల నిరుపేదలకు పంచాలని, ఇలాంటి గవర్నమెంట్ కి సంబంధించిన భూమిని తెలిసి తెలియక ఎవరూ కొనవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కనుకుల రాకేశ్, వార్డు సభ్యులు ధరావత్ తిరుపతి, అజ్మీరా రాజా, జంజిరాల శ్రీనివాస్, అనగందుల దినేశ్, అక్కపెల్లి సాయికుమార్, ఇస్లావత్ రాజేశ్వర్, చిలుక బాపు, గోస్కుల రాజు, పాముల మహేశ్, మర్నేని సాగర్, పత్తిపక మొగిలి, అజ్మీరా సురేశ్ తదితరులు పాల్గొన్నారు.